# దేవరకద్రలో మారనున్న రాజకీయ సమీకరణలు..!!

- కాంగ్రెస్‌ను వీడిన కాటం,కొండాలు..
- చెరో గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు..
- కాటం కారెక్కడంతో కారు జోరు పెరుగనుందా..?
- బీజేపి నుంచి దేవరకద్ర అసెంబ్లీ బరిలో కొండా..?

**భూత్పూర్,నవంబర్ 7,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు నేతలు పార్టీని వీడడంతో దేవరకద్ర రాజకీయం మలుపు తిరగనుంది.కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి టికెట్ దక్కక పోవడంతో నైరాశ్యానికి గురై మనస్థాపంతో పార్టీ సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ కారెక్కి గులాబీ కండువా కప్పుకున్నారు. నియోజకవర్గంలో ఎంతో కాలంగా కాంగ్రెస్‌వాదిగా పేరొంది,ఉమ్మడి పాలమూరు జిల్లాల నుంచి జెడ్పీటీసీల సంఘానికి అధ్యక్షునిగా పనిచేసి ఎంతో అపారమైన రాజకీయ అనుభవాన్ని కాటం గడించారు.చివరి నిమిషం వరకు తనకే దేవరకద్ర టికెట్ వస్తుందని ఆశించిన కాటంకు నిరాశ మిగలడంతో కసితో కారెక్కినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కాటం బీఆర్ఎస్‌లో చేరి గులాబీ తీర్థం పుచ్చుకోవడంతో దేవరకద్రలో అధికార పార్టీ బీఆర్ఎస్ లాభపడుతుందని పలువురు భావిస్తున్నారు.రెండు దఫాలు దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఎమ్మెల్యేగా మంచి పేరు తెచ్చుకున్న ఆలకు కాటం జోడు కావడంతో దేవరకద్రలో కారు జోరు పెరుగనుందని పలువురు విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కాటం చేరికతో తమ విజయం నల్లేరు మీద నడకేనని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇక కాంగ్రెస్ పార్టీని వీడిన మరో నేత కొండా ప్రశాంతరెడ్డి కూడా కాంగ్రెస్ నుంచి అసెంబ్లీ స్థానం ఆశించి నిరాశ పడ్డాడనే చెప్పాలి.కొండా ప్రశాంత్‌రెడ్డికి బీజేపీ సీనియర్ నేత డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలుండడంతో డోకూర్ చొరవ,ప్రోద్బలంతో కొండా ప్రశాంత్‌రెడ్డి బీజేపిలో చేరినట్లు తెలుస్తోంది.కొండా ప్రశాంత్‌రెడ్డికి స్థానికంగా దేవరకద్రలో మంచి రాజకీయ పలుకుబడి ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, కొండా ప్రశాంత్‌ఖరెడ్డిలు కాంగ్రెస్ పార్టీని వీడడంతో దేవరకద్రలో కాంగ్రెస్‌కు కొంత ఎదురు దెబ్బ ఉండగలదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.వీరిరువురు పార్టీని వీడడంతో దేవరకద్రలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు కొంత చీలుతుందనే అభిప్రాయమూ లేకపోలేదు.ఇక ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) కూడా ఇదే నియోజకవర్గానికి చెందినవాడు కావడంతో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకును కూడగట్టుకోవడంలో కొంత సఫలుడవుతున్నారని పలువురు చెబుతున్నారు.ఒకవేళ కొండా ప్రశాంత్‌రెడ్డికి బీజేపీ తరఫున టికెట్ ఇచ్చి బీ-ఫారమ్ కేటాయిస్తే దేవరకద్రలో బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీల రాజకీయం రసవత్తరంగా ఉండగలదని పలువురు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ముక్కోణపు పోటీలో నెగ్గేదెవరన్న మీమాంస ప్రతి ఒక్కరిలో నెలకొంది.మరో మూడు వారాలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరెంత సఫలీకృతమౌతారో వేచి చూడాల్సిందే..

## హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి..!

**సీనియర్ సిటిజన్స్‌తో ఆత్మీయ సమ్మేళనం..మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 07 ప్రభాతవార్త :** హైదరాబాద్ స్థాయిలో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గత 10 ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించాలని ఆయన కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన



మంత్రిని సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్

సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయసమ్మేళనానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.నియోజకవర్గం అభివృద్ధికి సీనియర్ సిటిజన్స్ సలహాలు,సూచనలు అందించా లని కోరారు. భారీ మెజార్టీతో తనను గెలిపించి మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహ కరించాలన్నారు. మహబూబ్‌నగర్ రూపురేఖలు మార్చిన మంత్రికి తాము అండ గా ఉంటామని సీనియర్ సిటిజన్స్ హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ జగపతి రావు, సాయిలు, శ్రీనివాస్‌గౌడ్, రాజసింహుడు, బాలరాజు, లక్ష్మణ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత నాదే..

**శివశక్తినగర్ వార్డు ప్రచారంలో యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 07 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులోని శివవక్తినగర్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో ప్రజలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి బాణాసంచా, డప్పుల దరువులు, మంగళ హార తులతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శివశక్తినగర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో



ప్రచారంలో పాల్గొన్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

భాగంగా మహబూబ్‌నగర్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలతో మమేకమై వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. వర్షాకాలం వస్తే చాలు వీధులు చెరువులు అవుతాయి అని వారు యెన్నం శ్రీనివాసరెడ్డితో వాపోయారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ పార్టే అని మహబూబ్‌నగర్‌లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే అభివృద్ధి ప్రతి ఇంటికి చేరే విధంగా నేను కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. స్వేచ్ఛగా జీవించాలన్నా, సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలన్నా, ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ గెలుపు అత్యంత కీలకమైనదని ఆయన ప్రజలు తెలియజేశారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి జహీబ్ అక్తర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్‌అలీ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీసెల్ ఛైర్మన్ లింగంనాయక్, మైనార్టీ సెల్ వైస్ ఛైర్మన్ మోయిజ్ పాల్గొన్నారు.

## నీటి కష్టాలు తొలగినయ్..

**ఎన్నికల ప్రచారంలో లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికిన జడ్చర్ల మున్సిపాలిటీ ప్రజలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 07 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సి పాలిటీలోని పాత బజార్ 13వ వార్డు, 22వ వార్డుల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే తమకు తాగునీటి కష్టాలు తీరాయని ఈ సందర్భంగా వార్డులో మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై ఎమ్మె



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ల్యే లక్ష్మారెడ్డి ఆరా తీశారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో అక్కడే ఉన్న వృద్ధులను ఆప్యా యంగా పలకరించారు. పెన్షన్ టైంకి ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాకే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెన్షన్లను రూ. 5016 కు పెంచుతామని, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు మూడువేలు అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జడ్చర్ల మరింత అభివృద్ధి బాటలో పయనించాలంటే మళ్లీ కారు గుర్తుకే అందరూ ఓటేసి ఆశీర్వదించాలని కోరారు.

## పాలకుల నిర్లక్ష్యం వల్లే..

# నడిగడ్డ అభివృద్ధి జరగలేదు..!



ప్రజాగర్జన సభలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు 24 గంటలు కరెంటు**

**రైతులకు 3 గంటలు కరెంటుపై చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమా**

**రైతులకు 24 గంటలు ఇస్తే నామినేషన్లను వాపస్ తీసుకుంటాం**

**చల్లా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసింది**

**వాల్మీకులకు ఎమ్మెల్సీ పదవి ఎస్టీ జాబితాలో చేర్చుతాం**

**అమ్మవారిని సైతం మోసం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్**

**ధరణి స్థానంలో కొత్తవిధానం అమలు చేస్తాం**

**అలంపూర్‌లో సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి**

**అమ్మవారిని దర్శించుకున్న పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

**గద్వాల ప్రతినిధి,ఇటిక్యాల,మక్తల్ నవంబర్ 7 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వస్తే నడిగడ్డ అభివృద్ధి జరగలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని మేలచెర్వు చౌరస్తాలో నిర్వహించిన విజయభేరి సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ , ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆశీర్వాదంతో ఇవ్వాల గద్వాల ఆడబిడ్డ, జడ్పీ చైంపర్సన్ సరితకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, ఒక చదువుకున్న ఆడబిడ్డను మీరందరూ ఆశీర్వదించి,ఎమ్మెల్యేగా గెలిపిస్తారన్నా సంపూర్ణమైన విశ్వాసం ఈ సభ ద్వారా గెలిపిస్తారన్నారు. సంపూర్ణమైన విశ్వాసం ఈ సభ ద్వారా కలిగిందన్నారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. గద్వాలలో నిర్వహించిన సీఎం కేసీఆర్ బహిరంగసభలో కనిపించని జనం



ప్రజా గర్జన సభకు హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



మక్తల్‌లో ...



ఇటిక్యాలలో ..

నేడు కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభలో కనిపించిందని సంతోషం వ్యక్తం చేశారు. నడిగడ్డ ప్రాంతాన్ని బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి జరగలేదని, 2009 లో అనాడు వరదల్లో నడిగడ్డలో వరదలు వస్తే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం వల్ల అభివృద్ధి జరగలేకపోయిందన్నారు. ఆనాడు కేసీఆర్ పాలమూరు ఎంపీగా ఉన్నప్పుడు కేసీఆర్ వరద ముంపు ప్రాంత పేదలందరికి ఇండ్లు కట్టిస్తానని చెప్పిన కేసీఆర్ ఏడ కట్టించి ఇచ్చిండ్రో తెలపాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేదండ్ల పాలనలో మన ప్రాంత పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, దళితులకు మూడెకరాల భూములు ఇవ్వలేదు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు, ఇవ్వల మన ప్రాంతాన్ని సంపూర్ణంగా నిర్లక్ష్యం చేసిండు, కాని ఈ ప్రాంతానికి వచ్చి అభివృద్ధి జరగకపోవడానికి మీ కష్టాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపిస్తున్నారు. ఇవ్వాల రైతులను ఆదుకోవాలంటే రైతులు పండించిన ప్రతి పంటకు, రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతులకు మేలు చేసినట్లయితే ఇదే గద్వాల గడ్డ మీద చర్చకు రావాలని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యకు టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు ఉన్న వాల్మీకి బోయలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకున్నా, అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకి బోయలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి వాల్మీకి బోయను తప్పకుండా ఎస్టీ జాబితాలో చేరుస్తామని సభాముఖంగా హమి ఇచ్చారు. రైతులకు కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు, రైతుకూలీలకు రూ.12 వేలు , 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని, రైతులు ఎవరు విద్యుత్ బిల్లులు కట్టకండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యుత్ బకాయిలు ఎత్తివేస్తామని అన్నారని అన్నారు. మీరంతా నవంబర్ 30 జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.మల్లురవి, కొల్లాపూర్ వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థులు మెగారెడ్డి,జూపల్లి కృష్ణరావు, నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్‌బాబు, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బలిగేర నారాయణరెడ్డి, గండపేట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**వాల్మీకి బోయలకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి**

**మక్తల్, ఆత్మకూరులో రెవెన్యూ డివిజన్‌లుగా చేస్తాం**

**రామ్మోహన్‌రెడ్డి అవినీతి పాలన అంతం కావాలి**

**చెరువులో మట్టి... వాగులో ఇసుక కొల్లగొట్టిన నాయకుని తరిమికొట్టండి**

**కారు పంక్చరు కావాలి**

**పేదింటి బిడ్డను ఆదరించండి : రేవంత్‌రెడ్డి**

**మక్తల్,నవంబరు 07 ప్రభాతవార్త :** మక్తల్‌ను రెండు ముక్కలుగా చేసి నారాయణపేటకు తాగునీరు కటకట చేసి వాగులో ఇసుకను చెరువులో మట్టిని మాయం చేసిన నాయకున్ని ఓటు ద్వారా తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం కొత్త గార్లపల్లి మార్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హాజరై సమావేశాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కట్టిన ప్రాజెక్టుల జూటా మాటలతో తాము కట్టినామని చెప్పుకుంటున్న ద్రోహులను తరిమి కొట్టాలని 2018లో రైతుబంధు - మిగతా4లో..

# ప్రజల అభ్యున్నతి కోసం.. ఆరు గ్యారెంటీలతో అద్భుతం...

**- రైతు భరోసాతో బరిలో.. - కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, నవంబర్ 07 ప్రభాతవార్త:** రైతు, ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారెంటీ పథకాలతో రానున్న ఎన్నికల్లో అద్భుతం సృష్టిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని ఎమ్మిరెడ్డిపల్లి, చింతలోనిపల్లి, తెలుగుపల్లి, కల్ములోనిపల్లి, ఎల్మపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, మహిళలకు ప్రతి నెల రూ.2500లు ఖాతాల్లో జమ, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంట సాగు చేసిన రైతులకు బోనస్ రూ.500లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, ఇండ్ల నిర్మాణాం కోసం రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, నేత కార్మికులకు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు రూ.4వేల పెన్షన్, పేదలకు రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా అందించి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, బీఆర్ఎస్ నాయకులు కుటుంబ పాలన కొనసాగించి వారి కుటుంబ ఆస్తులు పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించుకొని నిరుద్యోగ యువతను వీధి పాలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా దొంగ హామీలను గుప్పిస్తూ గ్రామాల్లో పర్యటిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలను మరోసారి మోసపోవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అచ్చంపేట, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ఎన్నికల ప్రచారంలో వంశీకృష్ణను ఆశీర్వదిస్తున్న మహిళలు

**కాంగ్రెస్‌లో చేరికలు...** బల్మూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు బల్మూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతయ్య, ఎంపీటీసీ శాంతమ్మ శ్రీను, వేముల శివయ్య, రంగయ్య, గుద్దటి ప్రవీణ్, మహేష్, బాలీశ్వర్‌గౌడ్‌లతో పాటు 100 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ**

## ఎన్నికల విధులు నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**




విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 07 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్‌మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన విడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా కలెక్టరేట్‌లో విడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ - మిగతా2లో..

# బీఆర్ఎస్ గెలుపు... ప్రజలందరి గెలుపు..!

**ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి**

**పనులు,జరగాల్సిన అభివృద్ధిని ప్రజలు గమనించాలి..**

**60 ఏండ్ల పాటు వలస పాలనలో రెండు తరాల భవిష్యత్‌ను నష్టపోయాం**

**మీడియా సమావేశంలో మంత్రి.నిరంజన్ రెడ్డి**

**పాల్గొన్న ఎంపీ,రాములు,మాజీ మంత్రి**

**నాగం జనార్దన్ రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 7,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ గెలుపు ఓ వ్యక్తిదో, పార్టీదో కాదని,ప్రజలందరి గెలుపని..ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు,జరగాల్సిన అభివృద్ధిని ప్రజలు గమనించి..మరో మారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.మంగళవారం వనపర్తి నాగవరం వద్ద బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఎంపీ.రాములు,మాజీమంత్రి నాగంజనార్దన్ రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 60ఏండ్లపాటు వలన పాలనలో రెండు తరాల భవిష్యత్‌ను నష్టపోయామని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి రాకతో వలసపోయిన వారు సేద్యం చేసుకుంటున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోనే విలక్షణమైన తీర్పును ఈ ఎన్నికల్లో వనపర్తి ప్రజలు పట్టం కగతారని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ ఆశల ఆకాంక్షల మేరకు పని జరిగిందని అనిపిస్తే భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు.

**ప్రజల మనుషులుగా మీ ముందున్నాం ఎంపీ రాములు...**

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజల మనుషులుగా మీ ముందున్నామని ఎంపీ రాములు అన్నారు.తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం వస్తుందని,కృష్ణార్జున లాగా మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారని.అందులో నాగం జనార్దన్ రెడ్డి సలహాలు సూచనలు కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీ తప్పక వస్తుందన్నారు. అభివృద్ధి చేసిన నాయకుడైన నిరంజన్ రెడ్డిని గెలిపించాలని,జిల్లాలో చేయని పని లేదు భవిష్యత్తులో ఎం చేయాలో ఇప్పటి వరకు అందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని పెట్టుకున్నారని ఎంపీ రాములు అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి,ఎంపీ రాములు,మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి

**భారీ మెజారిటీతో నిరంజన్ రెడ్డిని గెలిపించుకుంటాం : మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి**

ప్రశాంతంగా ఎన్నికలు జరిగి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఎన్నికలు ఒక యజ్ఞం,యుద్ధం లాగా కార్యకర్తలు అందరు కలిసి పనిచేసి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ నెల 30 వ తేదీ వరకు మనం కష్టపడుదాం.తరువాత 5 సంవత్సరాలు మనం కోసం కష్టపడుతారని అన్నారు.

**పనికి మాలిన సర్వేలు చేసి కాంగ్రెస్ పనిచేసే వారికి టికెట్ ఇవ్వలేదు : మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ పనికి మాలిన సర్వేలు చేసి..పని చేసేవారికి టికెట్ ఇవ్వలేదని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి వ్యాఖ్యనించారు.అనుక్షణం ప్రజల అభివృద్ధి కోసం తపన పడే వ్యక్తి నిరంజన్ రెడ్డి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జూపల్లి, పొంగెలేటిని చేర్చుకునేప్పుదే స్టేటస్ తగ్గిపోయిందని.. కాంగ్రెస్ నాయకత్వం వీళ్లద్దరిని పెట్టుకుని రాష్ట్ర మొత్తం చేతిలో వచ్చింతి అనుకుంటున్నారని ఏద్దెవా చేశారు.పనికి మాలిన సర్వేలు పెట్టుకుని కాంగ్రెస్ పనిచేసే వారికి టికెట్ ఇవ్వలేదని మంగిపడ్డారు.అన్ని కార్యక్రమాలను పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ పని చేస్తే అటువంటి వారికి స్తానం లేదని, వలసలు వచ్చిన వారికి ఇచ్చిరని...వారికి జిల్లాలు తెలియదు గ్రామాలు తెలియదని విమర్శించారు.59 స్థానాలు గెలిచినా ప్రభుత్వం రాదని మీ నాయకులే చెబుతున్నారని అన్నారు.ఈరు గ్యారెంటీ లు ఇస్తున్నారు కదా వాటిని ప్రజలు ఏట్లా నమ్మాలని ఆరోపించారు.రైతులకు మేలు జరిగిందంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే,వ్యవసాయ మీత శ్రద్ధ తీసుకుని,సంక్షేమం పై ఆసరా పింఛన్లు,ఒంటరి మహిళాలకు పింఛన్, 24 గంటల కరెంట్ ఇస్తున్నారని అన్నారు.మీ పాలన ఉన్న కర్ణాటక లో కేవలం 5 గంటల కరెంట్ ఇస్తున్నామని మీ నాయకులే చెబుతున్నారని వాపోయారు.మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,నాగం తిరుపతి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,రిజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్,మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యాం నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష



**బిజినేపల్లి,నవంబరు 07 ప్రభాతవార్త :** తెలంగాణలో కెసిఆర్ పాలన ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని కెసిఆర్ పాలన శ్రీరామరక్షగా పని చేస్తుందని ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. షాయినపల్లి గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశానికి వెన్నముక అయిన రైతులకోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభీమా, రైతుబంధు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే మాటలు, మూటలు, ముఠాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ధరణి వద్దు అనడం అంటే పటేల్, పట్వారీ వ్యవస్థను తెలంగాణలో మరోసారి తెచ్చినట్లేనని తెలంగాణ రైతాంగం గురుతెరగాలని హెచ్చరించారు. ఈసారి తెలంగాణ ద్రోహులకు, తెలంగాణ కోసం గడ్డి పోచల్లా పదవి త్యాగాలు చేసిన వారికి మధ్య ఈసారి పోటీ జరుగుతుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రశాంతంగా, సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్‌తోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి చిన్నారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, నిరంజన్, కురుమూర్తి, మాసయ్య పాల్గొన్నారు.

## రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలు..

**ఐకెపి ఏపిఎం విజయకుమారి**




**కోయిల్‌కొండ,నవంబరు 07 ప్రభాతవార్త :** రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల ఐకెపి ఎపిఎం విజయకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని శేరి వెంకటాపూర్, సూరారం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఏపీఎం విజయకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ రైతు పండించిన వరి ధాన్యానికి మంచి గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రైతు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా వరి కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలని సీపీఎం సూచించారు. కార్యక్రమంలో ఐకెపి సిసిలు నరేష్, సంతోష్, విఓఐ శాంతి నరసింహులు, కృష్ణయ్య, గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 27వ సారి రక్తదానం చేసిన బాబురావు..

**- సహాయ ఫౌండేషన్‌కు బాధితుల కృతజ్ఞతలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త :** వనపర్తికి చెందిన శాంతమ్మ అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని మల్లిక దవాఖానలో చేరారు. అక్కడ పరీక్షించిన వైద్యులు రక్తం అవసరం ఉందని చెప్పడంతో విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించారు. ఏ నెగెటివ్ రక్తం ఎక్కించాల్సి ఉందని తెలియడంతో మహబూబ్‌నగర్ బ్లడ్ బ్యాంక్‌లో అడిగినా ఫలితం లేకపోవడంతో సహాయ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్ యాదవ్ సంప్రదించగా రామచంద్రాపురానికి చెందిన బాబురావు అనే వ్యక్తిని దవాఖానకు పంపించి ఏ నెగెటివ్ రక్తదానం చేశారు. సమయానికి ఆదుకున్న రక్తదాతను ఫౌండేషన్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. బాబురావు ఇప్పటికీ 27సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.



## పరుగు పందెం అండర్ 17లో ప్రతిభ చాటిన నిఖిత



**చిన్నంబావి,నవంబరు 07 ప్రభాతవార్త :** జోనల్ స్థాయిలో అథ్లెటిక్స్‌లో పాల్గొనేందుకు వనపర్తి జిల్లా స్థాయిలో మంగళవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పెద్దదగడ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కె.నిచిత 100 మీటర్ల పరుగు పందెంలో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే లాంగ్‌జంప్‌లో జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. తమ పాఠశాల విద్యార్థిని ప్రతిభ సాధించడంతో ఆమెను వారి తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు. జోనల్ స్థాయి అండర్ 17 లో కూడా ప్రతిభ సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ బాలగౌడ్, గ్రామ సర్పంచ్ సురెందర్‌సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాలి..

**మొదటిపేజీ తరువాయి భాగం..**

ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈఎస్ఎంఎస్ యాప్‌లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించిన సమావేశాలు,సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటరు స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటరు స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగేవిధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్, మక్తల్ రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తాం..

**వచ్చిన మక్తల్ కోర్టు వెనక్కి పోయింది.. బలహీన వర్గాల బిడ్డగా శ్రీహరికి అవకాశం**
**ఉచిత కరెంటుపై తొలి సంతకం పెట్టింది కాంగ్రెస్ పార్టీయే**
**తాగుబోతుల తెలంగాణగా మార్చింది కెసిఆరే**
**మూడోసారి అవకాశం ఇస్తే మనవడికి సైతం పదవి**
**మక్తల్ ప్రచార సభలో నిప్పులు చెరిగిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**మక్తల్,నవంబరు 07 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ పరిధిలో ఆత్మకూర్, మక్తల్ రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టణంలోని గార్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రచార సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పెద్దలు రాహుల్‌గాంధి, సోనియాగాంధి, మల్లికార్జున్ ఖర్గే, మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థిగా వాకిటి శ్రీహరిని నియమించారని అన్నారు. వాకిటి శ్రీహరి కోటీశ్వరుడు, వ్యాపారవేత్త కాదని, సామాన్య కార్యకర్త అని గ్రామస్థాయి నుంచి సర్పంచ్‌గా, జడ్పీటిసిగా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా 30 ఏళ్లుగా పార్టీ జెండాను మోస్తున్న వ్యక్తిని అలాంటి సామాన్య కార్యకర్తకు సైతం ఎమ్మెల్యే టికెట్ కేవలం కాంగ్రెస్‌పార్టీలో మాత్రమే సాధ్యమని అన్నారు. స్వర్గీయ దయాకర్‌రెడ్డి తనకు కుటుంబ పెద్దన్న లాగని, ప్రశాంత్‌రెడ్డి యువకుడు అవకాశం ఇమ్మని కోరాడని, అయితే మక్తల్ నుంచి బలహీన వర్గాల బిడ్డగా వాకిటి శ్రీహరికి అధిష్టానం అవకాశం కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో 11 శాతం ముదిరాజ్‌లు ఉంటే బిఆర్ఎస్ 119 నియోజకవర్గాల్లో ఒక్కసీటు కూడా ముదిరాజ్‌లకు ఇవ్వలేదని దీంతో ఆత్మగౌరవం కోసం ముదిరాజ్‌లు పెద్ద సంఖ్యలో రోడెక్కారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మక్తల్ టికెట్‌తో పాటు, పటాన్‌చెరు, రాజేంద్రనగర్, గోషామహల్ టికెట్లను ముదిరాజ్‌లకు కేటాయించిందన్నారు. ముదిరాజ్‌లకు బిసి డి నుంచి బిసి ఏ గ్రూపునకు మార్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆత్మగౌరవం కోసం ముదిరాజులు కొట్లాడుతున్నారని తెలిపారు. స్వర్గీయ దయాకర్ అన్న బతికున్నప్పుడు అక్రమ ఇసుక కొట్టకుండా కాపాడారని, ప్రస్తుత ఎమ్మెల్యే ఇసుక భూ అక్రమదారుడుగా నిలుస్తున్నారని, దళితబంధులో 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని, కాంట్రాక్టులు ఇతర పనుల కోసం అందరిని తిట్టి కొట్టి బెదిరిస్తున్నారని విమర్శించారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎల్బీ స్టేడియం ప్రమాణ స్వీకారోత్సవ సభ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ తొలిసంతకం పెట్టింది ఉచిత కరెంటు ఫైల్ మీదేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల,భీమా నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, శ్రీరామ్‌సాగర్, దుమ్ముగూడెం, రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులతో పాటు మెట్రో ఎయిర్‌పోర్టు, హైటెక్‌సిటీ అన్ని కట్టింది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. మక్తల్‌లో హైవేతో పాటు కృష్ణానది మీద బ్రిడ్జి సైతం కట్టింది కాంగ్రెస్సేనని తెలిపారు. మక్తల్‌లో కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు అత్యధిక సంఖ్యలో ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, అండ్ టీమ్ రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ వనజ ఆంజనేయులుగౌడ్,మల్లురవి, నేతలు బాలకృష్ణారెడ్డి, కొత్తకోట సిద్ధార్థరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డ, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి,నాగరాజుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, గడ్డంపల్లి హనుమంతు, కోళ్ళ వెంకటేష్, పారేవుల విష్ణు, రవికుమార్, గణేష్‌కుమార్, అన్ని మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారు...

**- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకల జనులు బాగు పడుతారు.. - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, నవంబర్07 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారని, కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకలజనులు బాగుపడుతారని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా మాడ్గుల మండలం అంతంపేట, అందుగుల,అన్నెబోయిన్ పల్లి, సుద్దపల్లి, అర్కపల్లి, కుబ్యాతండా గ్రామాల్లో మలిదశ ఉద్యమకారులు, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపరిచిన పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, బీఆర్ఎస్ నాయకులు కుటుంబ పాలన కొనసాగించి వారి కుటుంబ ఆస్తులు పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించుకొని నిరుద్యోగ యువతను వీధి పాలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా దొంగ హామీలను గుప్పిస్తూ గ్రామాల్లో పర్యటిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలను మరోసారి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, మహిళలకు ప్రతి నెల రూ.2500లు ఖాతాల్లో జమ, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంట సాగు చేసిన రైతులకు బోనస్ రూ.500లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, ఇండ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, నేత కార్మికులకు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు రూ.4వేల పెన్షన్, పేదలకు రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా అందించి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కల్వకుర్తి, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పద్మారెడ్డి, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్, టీపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, శేఖర్‌గౌడ్, జంగయ్యగౌడ్, యాదయ్యగౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్, చలపతి గౌడ్, అందుగుల రాజు తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

# బారాసాతోనే సుస్థిర పాలన..!

**అచ్చంపేట బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు**
**అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి**
**నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా**

**ఉప్పునుంతల,నవంబరు 07 ప్రభాతవార్త :** బారాసా పాలనతోనే తెలంగాణ రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే, బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని సీబీ తండా, సూర్యానాయక్‌తండా, పెనిమిళ్ల, గువ్వలోనిపల్లి, లత్తిపూర్, ఈరట్యాన్‌పల్లి, అయ్యవారిపల్లితండా, పిరట్వాన్‌పల్లి తండా, సూర్యతండా, రాయిచేడ్, కొరటికల్, వెల్టూరు, తాదూరు గ్రామాలలో పర్యటించి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాలలో కోలాటాలు, ఆటపాటలతో గ్రామాల్లో మారుమోగింది. ఈ సందర్భంగా బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ ప్రజలు అభివృద్ధికి నోచుకోక గోసపడినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటనంతరం సీఎం కెసిఆర్ ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు పరిచినట్లు, నిధులు, నీళ్లు, నియామకాల కోసం సాగిన పోరాటంతో ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన బారాస పార్టీకి ప్రజలు అండగా నిలిచి ఆదరించాలని, గ్రామాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. పేద ప్రజలు అభ్యున్నతి కొరకు బారాసా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల అవసరాలు, అభ్యున్నతి లక్ష్యంగా రూపొందించింది అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కొరకు రైతుబంధు, రైతుభీమా అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్‌దేనని అన్నారు. ఈ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఉప్పునుంతల మండల ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని, మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, పెనిమిళ్ల ఎంపిటిసి సంబు భాస్కర్, బూరం మల్లేష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్, సర్పంచ్‌లు గోపిరెడ్డి, రమేష్‌రెడ్డి (శోభన్‌రెడ్డి), కట్ట వెంకటయ్య, రాఘవులు, మల్లేష్, తాదూరు శివుడు, బాల్‌లింగం, అలివేల, మణెమ్మ, నాయకులు సూర్యతండా సేవ్యనాయక్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు లింగంపల్లి సుల్తాన్, మైనార్టీ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఖాజా, గిరిజన మోర్చా నాయకులు వసురాంనాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు



కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, ప్రజలు

# ప్రజలు మేల్కోవాలి... తెలంగాణ ద్రోహిని తరిమికొట్టాలి...

**- గ్రామాల్లో అభివృద్ధి శూన్యం...**



పజా చైతన్యయాత్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 07 ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా తెలంగాణ ద్రోహిని తరమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండలం ఎదిరే గ్రామంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించి హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500లు, రూ.500లకు సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణించే పథకాన్ని ప్రవేశ పెడుతామన్నారు. ప్రతి సంవత్సరం 15వేల రూ॥లు రైతులకు అందిస్తున్నామని, కౌలు రైతులకు కూడా 12వేల రూ॥లు చెల్లించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు గది నిర్మాణానికి రూ.3లక్షల రూ॥లను, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటిని అమలు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి వ్యవసాయ భూ పంపిణీ, రైతు రుణమాఫీ ఉచితవిద్య,ఇంటికోఉద్యోగం హామీలను అమలు చేయలేదన్నారు. బిజనపల్లి మండలం లటుపల్లి గ్రామం ఎర్రకుంట తాండ నుంచి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజేష్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరారు.పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ చేతిలో దగాపడ్డ తెలంగాణ

**బిజినేపల్లి,నవంబరు 07 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ చేతిలో దగాపడ్డ తెలంగాణ ప్రజానీకాన్ని విముక్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని డా. కూచుకుళ్ల సరిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సతీమణి సరిత సోమవారం బిజినపల్లి మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. డా. సరిత మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చిన కెసిఆర్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, పరీక్ష పేరుతో కోట్ల రూపాయల ఫీజుల దోపిడీ సర్కార్ చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పేద ప్రజల ముందుకు వస్తుందని వారికి భరోసా కలిగించే ప్రభుత్వం కాంగ్రెస్ ఒకటేనని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తుందన్నారు. మహిళల కోసం ప్రతినెల రూ. 2500, కేవలం రూ. 500లకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసి బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, ప్రతి ఏటా రైతుల కు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ. 15 వేలు, రూ. 12 వేలు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోన స్ అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అంతకు ముందు శ్రీశ్రీశ్రీ ఆనందగిరి లక్ష్మివెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటస్వామి, మిద్దె రాములు, చంద్రకళ పర్వతాలు, ముక్తార్, ఈశ్వర్, వెంకటేష్, ఎండి పాషా పాల్గొన్నారు.



బిజినేపల్లిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. కూచుకుళ్ల సరిత

# మాతా,శిశు సంరక్షణ వివరాలు నమోదు చేయండి

**వీపనగండ్ల,నవంబర్ 7,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆశడే వర్కర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..ఆశ వర్కర్లకు గ్రామ జనభాను బట్టి లక్ష్యాలు ఇచ్చామని ఈ లక్ష్యాలను పూర్తి చేసి గర్భవతుల,మాత శిశు సంరక్షణ వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని చెప్పారు.అదేవిధంగా విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.గ్రామంలోని ప్రజలకు,గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధుల గురించి,ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు సూచనలు,సలహాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దయామని,మల్టీపర్పస్ హెల్త్ పర్పస్ డాక్టర్ హేమ వర్ధన్,డాక్టర్ శ్వేత,పబ్లిక్ హెల్త్ నర్స్ నాగరత్నమ్మ,సూపర్ వైజర్స్,ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆశ వర్కర్ల లక్ష్యాలను వివరిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ,డాక్టర్ దయామని

## వాహన తనిఖీల్లో దొరికిన నగదు : ఎస్సై



**వీపనగండ్ల,నవంబర్7,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని కల్వరాల గ్రామ రైతు వేదిక దగ్గర స్థానిక ఎస్సై రవి ప్రకాష్ ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలతో కలిసి వాహన తనిఖీలు చేయడం జరిగింది.వాహన తనిఖీలలో భాగంగా కల్వరాల గ్రామానికి చెందిన బి.రంజిత్ తండ్రి కృష్ణయ్య (30సం)వాహనంలో 3,97,000/ వేల రూపాయలు నగదు దొరికినది. దీనికి సంబంధించి అతని దగ్గర వివరాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశామని ఎస్సై రవి ప్రకాష్ తెలిపారు.వాహనాల తనిఖీలలో కేంద్ర పోలీస్ బలగాలతో పాటు,స్థానిక పోలీసు బృందం పాల్గొన్నారు.

## రెండు నామినేషన్లు దాఖలు ..

**గద్వాల ప్రతినిధి నవంబర్ 7 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలలో భాగంగా మంగళవారం నాడు రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అపూర్వ చౌహాన్ తెలిపారు. ఐడిఓసిలోని రిటర్నింగ్‌అధికారి ఛాంబర్‌లో పిరమిడ్‌పార్టీ ఆఫ్ ఇండియాతరపున ధరూర్‌మండలం, జాంపల్లి గ్రామానికి చెందిన సుబ్బారావు తననామినేషన్ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌పార్టీకి చెందిన గొంగళ్లరంజిత్ కుమార్, చింతలకుంట,కేటీదొడ్డి మండలం నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అధికారి క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించారు.

## జడ్చర్లలో 4 నామినేషన్లు..



**మహబూబ్‌నగర్‌బ్యూరో,నవంబర్7,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లప్రక్రియ కొనసాగుతున్నది. ఎల్లుండి ఆఖరి తేది కావడంతో నామినేషన్ల జోరు పెరిగింది. బుధవారం మంచిరోజు అని చాలామంది నామినేషన్ దాఖలు వేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం 3నామినేషన్లు దాఖలయ్యాయి. బీజేపీ నుంచి చిత్తరంజన్‌దాస్, బీఎంపీ నుంచి ఆనంద్ ఉమ్మడి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముడావత్ శంకర్, ఆర్‌సీపీ ఐనుంచి వెల్జాల్ బసవయ్య , మహబూబ్‌నగర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మున్నూరు రవి దాఖలుచేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన ప్రమోద్‌రెడ్డి..

**అడ్డాకుల,నవంబరు 07 ప్రభాతవార్త :** వన పర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన ఎర్రజమ్మని లక్ష్మి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఆరోగ్యం క్షీణించి తుదిశ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి నియోజ కర్గ సమన్వ యకర్త ప్రమోద్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢసాను భూతిని వ్యక్తంచేస్తూ ఆర్థికసాయం అంద జేశారు.ఈకార్యక్రమం లో మండల పార్టీఅధ్యక్షులు వేణుయాదవ్,పెద్దమందడి జడ్పీటిసి రఘుపతిరెడ్డి,మాజీఎంపిపి దయాకర్,స్థానిక సర్పంచ్ పద్మానరసింహ,ఎంపిటిసి గణేష్,టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరసింహ,యూత్ ప్రెసిడెంట్ శివ,నాయకులు శ్రీధర్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, మలక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..

- ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీకి వెళ్తా...
- కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట, నవంబర్07 ప్రభాతవార్త:** అచ్చంపేట ప్రజల ఆత్మాభిమానా న్ని కాపాడుతూ ఈ ప్రాంత బిడ్డగా అందరితో కలిసి కట్టుగా అభివృద్ధికి దోహద పడుతూ ముందుకు సాగుతూ ప్రజల సమస్యలే తన సమస్యలు భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. పార్టీ విభేదాలు పెట్టుకోకుండా తాను చేస్తున్న వైద్య వృత్తిలో నల్లమల్ల ప్రాంతానికి చెందిన ఏ ఒక్కరికి కూడా వైద్య పరంగా ఇబ్బంది కలిగిందని, తన వద్దకు చికిత్స నిమిత్తం వచ్చిన రోగులను చికిత్సతోనే కాకుండా తన మృదువైన మాటలతో వైద్యాన్ని నయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అచ్చంపేట నియోజకవర్గంలో బరిలో ఉండి తన ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో ఎలాగైనా అసెంబ్లీకి వెళ్లి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు కృషి చేస్తానని ప్రజలతో ఆశీర్వాదం తీసుకుంటున్నారు. 2004 ఎన్నికల్లో గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి అభివృద్ధిని సాధిస్తూ కార్యకర్తలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉన్నారు.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి చవి చూసిన తాను నమ్ముకున్న కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రతినిత్యం ప్రజలతో, కార్యకర్తలతో కలిసి మెలిసిగా అప్యాయతగా మెలుగుతూ అందరి ఆధరాభిమానులు పొందుతూ అందరికి అందుబాటులో ఉన్నారు. ఎన్నో అవకాశాలు వచ్చిన నమ్మిన సిద్ధాంతాన్ని, పార్టీని విడిచి పెట్టకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకొని ఉన్నందుకు కాంగ్రెస్ అధిష్టానం వంశీకృష్ణ సేవలను గుర్తించి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా నియమించారు. దీంతో జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు పార్టీని బలోపేతం చేస్తున్నారు. అభ్యర్థుల గెలుపును తన భుజాలపై వేసుకొని నడిపిస్తున్నారు.

**భర్త అడుగుజాడల్లో సతీమణి అనురాధ:** కష్ట సుఖాల్లో పాలు పంచుకొని సంసారాన్ని చక్కబెట్టాల్సిన భార్యలు కొంత మంది ఉంటే ఆమె వైద్యురాలు కావడంతో భర్త చేస్తున్న వైద్య వృత్తిలో తోడునీడై నల్లమల్ల ప్రాంత ప్రజల ఆరోగ్య బాగోగులను చూస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలను చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ పొందుతున్నారు. రాజకీయ రంగంలో ప్రవేశించి భర్తతో పాటు ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతూ నల్లమల్ల ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది.

**పేరు :** చిక్కుడు వంశీకృష్ణ
**తల్లిదండ్రులు :** కిష్టమ్మ, బాలయ్య
**పుట్టిన తేదీ :** 12/09/1966
**స్వగ్రామం :** అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి.
**భార్య :** చిక్కుడు అనురాధ
**పిల్లలు :** యశ్వంత్, యుక్తాముఖి
**విద్యార్హత :** ఎంబీబీఎస్, ఎమ్ఎస్ సర్జన్ ఉస్మానియా మెడికల్ కళాశాల
**వృత్తి :** వైద్యులు
**రాజకీయ ప్రవేశం :** 1994లో కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. 2004లో అసెంబ్లీ ఎన్నికల్లో సమీప అభ్యర్థి పోతుగంటి రాములుపై విజయం సాధించారు.

## జాతర పనులలో వేగం పెంచాలి

**దేవాదాయ, ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు**



స్వామివారిని దర్శించుకుంటున్న దేవస్థాన అధికారి రామకృష్ణారావు

**చిన్నచింతకుంట, నవంబరు7 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జాతర పనులను మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు పరిశీలించారు. జాతర మైదానంలోని భక్తులకు ఏర్పాటు చేసిన కుళాయిలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, జాతరలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని దేవస్థానం ఈఓ మదనేశ్వర్‌రెడ్డికి సూచించారు. జాతర పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి చరిత్ర వివరించి శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు ఇచ్చారు. వీరి వెంట దేవస్థాన ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

## గూడెం గ్రామంలో అసంపూర్తిగా సిసి రోడ్లు

**సైడు మట్టి వేయని సిసి రోడ్.. స్పీడ్ బ్రేకర్లు లేక అదుపు తప్పుతున్న వాహనాలు**




సిసి రోడ్ల సైడుకు మట్టి కొట్టక ప్రమాదకరంగా కనిపిస్తున్న దృశ్యం

**చిన్నంబావి, నవంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఎన్నికల కోడ్ రావడంతో హడావుడి పనులు చేపట్టి, కనీస రోడ్డు అంచులకు మట్టి వేయకపోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదివారం గ్రామానికి చెందిన మేకల బిచ్చన్న బొలెరో వాహన అదుపుతప్పి రోడ్డు పక్కకు పల్టీకొట్టింది. నిమిషాల్లో ప్రాణాపాయం తప్పింది. అసలే కొత్త రోడ్లు, పైగా బ్రేక్ కట్టలు, సైడ్ మట్టి వేయకపోవడంతో బైకులు ఆటోలు అదుపుతప్పి పలువురు గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. కావున నూతన సిసి రోడ్లకు ఇరువైపులా మట్టిని నింపి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత సిసిరోడ్ల కాంట్రాక్టర్లకు ఉంది. పర్యవేక్షించాల్సినఅధికారులు పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యంతో రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ప్రాణాపాయలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభకు తరలిన నాయకులు



**మాగనూరు, నవంబరు7 ప్రభాతవార్త:** మండలంలోని ప్రజలంతా కాంగ్రెస్ మహాసభకు పెద్ద ఎత్తున బయలు దేరడం జరిగింది. మక్తల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీహరి పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న హామీలను పక్కకు నెట్టి కుటుంబ పాలన చేస్తున్నారని మక్తల్ నియోజకవర్గంలోని శ్రీహరిని గెలిపించుకుని అభివృద్ధి వైపు అడుగు వేయాలని భవిష్యత్తులో తమ ఆశయాలను తీరుస్తారని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటారని సొంతంగా ఈ సభను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామం నుంచి మహిళలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.

# గ్రామాలలో వేడెక్కుతున్న రాజకీయం



**ఉప్పునుంతల, నవంబరు 07ప్రభాతవార్త:** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందడి గ్రామాల్లో వేడెక్కుతున్నాయి. ప్రస్తుతం నామినేషన్ల పర్వం కొనసాగుతుండడం గ్రామాలలో తమ తమ అభ్యర్థులను గెలిపించుకునేం దుకు బలాబలాలు నిరూపించుకునే పనుల్లో నిమగ్నమవుతుండగా, కొన్ని గ్రామాల్లో పార్టీల ఫిరాయింపు పరంపర కొనసాగుతున్నాయి. ఒపక్క ఇంటిం టికి, గడప గడపకు తాము చేపట్టబోయే అభివృద్ధి పనులపై, ప్రజలకు అంది ంచే సంక్షేమ ఫలాలపై ఓ పార్టీ ప్రజలకు అవగాహన కల్పిస్తుండగా, అధికా రపక్షం గతంలో చేసిన సంక్షేమ ఫలాలు తమ అభ్యర్థి గెలుపునకు అవకా శాలు ఉన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చెప్పుకుంటూ గడపగడపకు తిరిగి కెసిఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందు నేనని రాష్ట్రంలో సమర్థ వంతమైన పాలన బిజెపి నుంచే అవుతుందని బిజెపి పార్టీ శ్రేణులు ఇంటిం టికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నారు. ఏదేమైనా ప్రజలు ఎవరికి వేయాలనేది నిర్ణయించుకుని ఉన్నప్పటికి తమ నిర్ణయాన్ని బయటికి చెప్పకుండా రహస్యంగాఉంచుతున్నారు. దీంతో అన్ని పార్టీలకు అగ్ని పరీక్షగా మారిందని చెప్పవచ్చు.

# కాంగ్రెస్‌లోకి అధికార పార్టీ సర్పంచ్

**- అభివృద్ధిని కాంక్షించి కసిరెడ్డి బాటలోనే కాంగ్రెస్‌లోకి సర్పంచ్ జయలక్ష్మి రాజు**



కసిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న సర్పంచ్ జయలక్ష్మి రాజు

**కల్వకుర్తి, నవంబర్ 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుల మండలం అందుగుల గ్రామంలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్ జయలక్ష్మిరాజు, వార్డు సభ్యులు రమణపల్లి రమేష్, కొప్పుల అలివేలు, చెన్నయ్యగౌడ్‌తో పాటు పలువురు నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయలక్ష్మి రాజు మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈ ప్రాంత ఎమ్మెల్యే తన స్వలాభాల కోసమే పనిచేశారు కానీ ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా పదవిలో ఉండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారోనని, అలాంటి వ్యక్తి అభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందుతుందనే విశ్వాసం ఉందని, ఆయన హయంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి ఆగమైందని, విద్య, వైద్యానికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్నారే తప్ప రాష్ట్ర, ప్రజల అభివృద్ధికి ఏ మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో చేర్చి రాష్ట్ర ప్రజలను దౌర్భగ్య స్థితికి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని కసిరెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కసిరెడ్డికి గ్రామస్తులు ఎడ్ల బండ్లతో స్వాగతం పలికి యువతులు హారుతలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉద్యమకారులు, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పద్మారెడ్డి, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్, టీపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, జగన్, శేఖర్‌గౌడ్, జంగయ్యగౌడ్, యాదయ్యగౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్, చలపతి గౌడ్, అందుగుల రాజు తదితరులు ఉన్నారు.



కసిరెడ్డికి హారతులతో స్వాగతం పలుకుతున్న యువతులు

# కుల వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట

**-తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి**

**కల్వకుర్తి, నవంబర్ 07 ప్రభాతవార్త:** కులవృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యంలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వృత్తులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ వాళ్లను ఆర్థికంగా బలోపేతమయ్యే విధంగా ప్రోత్సహించారని వారు తెలిపారు. రజకలనుద్దేశించి దోబి ఘాట్లను నూతన పద్దతిలో ఏర్పాటు చేయిస్తామని వారు తెలిపారు. అన్ని కుల వృత్తుల వారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగానిలువాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, అంజయ్య, నాగరాజు, కృష్ణయ్య, శ్రీనివాసులు, రాములు, కరుణకార తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

# మేమంతా లక్ష్మారెడ్డి వెంటే ఉంటాం!

- నాయి బ్రాహ్మణులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం
- లక్ష్మారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిస్తామంటూ తీర్మాణం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు నాయి బ్రాహ్మణులకు అండగా నిలిచిందని, అందుకే తామంతా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే ఉంటామంటూ నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. సీఎం కెసిఆర్ నాయి బ్రాహ్మణుల కులవృత్తికి ఉచిత విద్యుత్ అందిస్తున్నారని తమకు అండగా నిలిచిన ప్రభుత్వం వెంటే ఉంటామంటూ లక్ష్మారెడ్డికే తమ పూర్తి మద్దతు అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ఎప్పటిలాగే కొనసాగాలంటే మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మీ ముందరే ఉన్నాయని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతూ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మిశివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మిరవిందర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, నాయకులు పాలాది రామ్మోహన్, పిట్టల మురళి, శ్రీకాంత్, నాగిరెడ్డి, నాయి బ్రాహ్మణులు వందలాదిగా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# బిసిలపై కొల్లాపూర్ ఎమ్మెల్యే చిన్నచూపు

**అందుకే కాంగ్రెస్‌లో చేరాను: బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజ్జి ఈదన్న యాదవ్**

**చిన్నంబావి, నవంబరు 07 ప్రభాతవార్త:** చిన్నంబావి మండలంలో రైతులకు సాగునీరు అందించలేని అసమర్థుడు ఎమ్మెల్యే అని, వెనకబడిన వర్గాలకు చెందిన వారిని చిన్నచూపు చూసేవ్యక్తి ఎమ్మెల్యే అతని సామాజిక వర్గం నేతల ధోరణి తనకు నచ్చలేదని చిన్నంబావి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గజ్జి ఈదన్న యాదవ్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఈదన్న యాదవ్, బెక్కెం గ్రామ సర్పంచ్ పద్మ గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తాను మొదటి నుంచి కాంగ్రెస్ వాదినే అని, తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యే దగ్గర గత నాలుగేళ్లుగా అయిష్టంగానే పని చేసామని కనీసం ఫోన్ ఎత్తడం లేదని ఏదైనా పని కావలిస్తే తన సామాజిక వర్గము మండలస్థాయి లీడర్లను వెంటబెట్టుకుని రావాలని చెప్పే వాళ్లని అన్నారు. ఏ పని కావాలన్నా హైదరాబాద్‌లో ఉన్న తన ఇంటికి పోవాలంటే వ్యయ ప్రయాసలు పడే వాళ్లమని, సామాన్య ప్రజలు సైతం ఎందరో వాహనాలు తీసుకుని వేల రూపాయల ఖర్చుతో తన ఇంటికి వెళ్లి పూలబొకేలు ఇస్తే తప్ప పని జరగలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి మళ్లీ నేను కాంగ్రెస్ పార్టీలో మనస్ఫూర్తిగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. చిన్నంబావి మండలం అభివృద్ధి చెందలేదని రైతుల పంటలకు కూడా నీళ్ల ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం అని ప్రజలకు ఏమి ఉపయోగం లేదని, అలాగే సింగోటం నుండి గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌కు లింక్ కెనాల్ పనులు చేయించలేని అసమర్థుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఏదో ఎలగబెడతాడని ఓట్లువేసి గెలిపిస్తే తన సొంత అభివృద్ధి కోసం అమ్ముడుపోయాడని, మండల అభివృద్ధి, తాలూకా అభివృద్ధి మాజీ మంత్రి జూపల్లి వల్లనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బెక్కెం గ్రామ సర్పంచ్ పద్మ గట్టయ్య, కృష్ణారెడ్డి, చిన్నంబావి మండల నాయకులు కళ్యాణ్‌రావు, విద్యాసాగర్ రావు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.



కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న ఈదన్న యాదవ్

## మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్7, ప్రభాతవార్త:** వనపర్తి మండలం నాచాహళ్లి నుండి మాజీ సర్పంచ్ రాములు, ఆధ్వర్యంలో 4 గురు, ఖాసీం నగర్ నుండి రాము ఆధ్వర్యంలో 17 మంది, బండరావిపాకుల నుండి 10 మంది కాంగ్రెస్ బీజేపీ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిల సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, ఉపాధ్యక్షుడు ప్రతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో నిరంతరంగా చేరికలు జోరు కొనసాగుతున్నది. మంగళవారం బాదేపల్లి పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ పెద్దపల్లి రాంరెడ్డి సతహా పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్‌కు చుక్కెదురైంది. కొత్తూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు జగన్, రాజయ్యతోపాటు 100మంది వరకు పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేదలకు సంక్షేమం కాంగ్రెస్ హయాంలోనే కొనసాగిందన్నారు. ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని, మహిళలకు, పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ అవినీతి అరాచక పాలనకు చమరగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అది స్పష్టంగా తెలుస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## కరివెన, తాటికొండలో కేఎస్ఆర్ విస్తృత ప్రచారం



కరివెన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, నవంబర్7, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కరివెన, తాటికొండలలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(కెఎస్ఆర్) విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రెండు దఫాలు బీఆర్ఎస్‌కు ఓటేసి అధికారమిచ్చారని, తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు చాలా ప్రయోజకారిగా ఉన్నాయని, ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కరివెన. తాటికొండ గ్రామాల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మహిళా నాయకురాలు మంజులారెడ్డితో పాటు ఇతర నాయకులు అశోక్‌రెడ్డి, రాఘువరెడ్డి, తిరుపతి రెడ్డి, మధురెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్థానానికి 2 నామినేషన్లు దాఖలు

**కల్వకుర్తి, నవంబర్ 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి అసెంబ్లీ స్థానానికి మంగళవారం 2 నామినేషన్లు దాఖలయ్యాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జటావత్ రామ్‌చంద్రునాయక్, సోషలిస్టు యూనిటి సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్ట్ అభ్యర్థి పాలాది కిరణ్‌కుమార్‌లు వేర్వురుగా తమ నామినేషన్లు ఎన్నికల ఆర్ఓ శ్రీనునాయక్‌కు అందించారు.

## పేద ప్రజల అభ్యున్నతికై పనిచేస్తా

**చిన్నచింతకుంట, నవంబరు 07 ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతికై తనవంతు కృషి చేస్తానని బోయ రాము తెలిపారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గాను నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి బిడ్డగా మీ ముందుకు వస్తున్న తమనునియోజకవర్గంలోని బిసిలందరు ఆదరించి ఓటుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## చెక్‌డ్యామ్ తొలగించాలంటూ మండల కేంద్రం బంద్

**చిన్నచింతకుంట, నవంబరు7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాగులో నిర్మించిన చెక్‌డ్యాం, కరకట్టను తక్షణమే తొలగించాలని ఆందోళనలో భాగంగా మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో సిసి కుంట మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ మాట్లాడుతూ వాగులోని చెక్‌డ్యాం నిర్మించడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గతంలో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన బిఆర్ఎస్ నాయకుల మాటలు విని చెక్‌డ్యాం నిర్మాణం చేశారని వారు ఆరోపించారు. ఆరు నెలలుగా దీనిని తొలగించాలని అందరికి వినతి పత్రాలు ఇచ్చి అనేక రకాలుగా విజ్ఞప్తులు చేసిన ప్రజల సమస్యని పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే రెండు, మూడు రోజుల్లో మండల కేంద్రంలో 10 గంటల మహా రాస్తారోకో చేపడుతున్నామని వారు హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన మండల కేంద్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**మాగనూరు, నవంబరు7 ప్రభాతవార్త:** మాగనూరు మండలంలోని ఎమ్మార్పీఎస్ నూతనంగా ఎన్నిక చేసుకోవడం జరిగింది. మండల ఎమ్మార్పీఎస్ ఇంఛార్జిగా గజపతి ఎన్నికయ్యారు. మాదిగ విశ్వరూప మహాసభను పురస్కరించుకుని మందకృష్ణ మాదిగ చేపట్టిన ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుండి నవంబర్ 11వ తేదీన జరిగే ఛలో హైదరాబాద్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు పెద్దింటి లక్ష్మణ్, పెద్దింటి సీరియల్ లింగప్ప, శివశంకర్, ఆంజనేయులు, వెంకటేష్, లక్ష్మణ్‌రాజు పాల్గొన్నారు.

## లింగాలలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**లింగాల, నవంబరు 7 ప్రభాతవార్త:** కారు గుర్తుకు ఓటేసి అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం పచ్చగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వెంకటగిరి, డైరెక్టర్ శంకర్‌నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు




పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

**కొత్తకోట, నవంబర్ 7, ప్రభాతవార్త:** కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్ రెడ్డి పాల్గొని జోరుగా ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమడబాకుల గ్రామ కాంగ్రెస్ పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ మన్యం, సలీం, ఇద్దరు వార్డ్ మెంబెర్స్ తో పాటు 52 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జీఎంఆర్ పార్టీ కండువాలు కప్పి సాధా రణంగా ఆహ్వానించారు. అదేవిధంగా అప్పరాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, లోక్య నాయక్, జంగల గోపి, మన్యం, మల్లేష్, పరశురాం 24 మంది బిబిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు బిఆర్ఎస్ నువీడి దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బోయాజ్, ప్రశాంత్ నాయకులు పాల్గొన్నారు.

## 8న మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్

**కొత్తకోట, నవంబర్7, ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 8న కొత్తకోట మున్సిపాలిటీలోని శివ గార్డెన్స్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ అన్నారు. మంగళవారం అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర హెూం మినిస్టర్ మహెమూద్ అలీ, దేవ కద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, విశిష్ట అతిధిగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ పాల్గొంటారని తెలిపారు. ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ తో పాటు.. మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కేగన్, న్యాయవాది అలీంలు కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, మాజీ వార్డు సభ్యులు రజియొద్దిన్, సీనియర్ నాయకులు బాబా, ఉద్య మకారులు చాంద్ పాషా, సయ్యద్ అజీమ్, ప్రధాన కార్యదర్శి ఎండి తాహెర్ బాబా, పట్టణ కార్యదర్శులు మతీన్, ఫజల్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ, మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్, మైనారిటీ ప్రచారకార్యదర్శిఎండిజహీర్, బిఆర్ఎస్ నేత వినోద్ సాగర్ లు పాల్గొన్నారు.

## ఒక్క నామినేషన్ దాఖలు



వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఎల్లయ్య

**వనపర్తి ప్రతినిధి, నవంబర్7, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో 5వ రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు. రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన బంకల ఎల్ల య్య అభ్యర్థి ధర్మ సమాజ్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రారంభమైన రెండవ రోజు ఒక నామినేషన్ రాగా అయిదవ రోజు అయిన మంగళవారం ఒక నామినేషన్ వనపర్తి నియోజకవర్గం నుండి దాఖలు అయినట్లు తెలిపారు.

## అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి మార్పు?

**ఉండవల్లి, నవంబరు07 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిని ఎట్టకేలకు ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో దాదాపు సిట్టిం గ్ ఎమ్మెల్యేలకు కెసిఆర్ మళ్లీ టికెట్లు ఇచ్చారు. అందులో ఎమ్మెల్యే అబ్రహాం కూడా ఉన్నారు. కాని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఒత్తిడికి తలొగ్గిన అధిష్టానం ఊహించని విధంగా ఎమ్మెల్సీ తన అనుచరుడు విజయుడుకు టికెట్‌కోసం సిఫారసు చేశారు. ఇప్పుడు అధినేత ఆయనకే బిఫాం ఇవ్వబో తున్నట్లు సమాచారం.

**అభ్యర్థి మార్పుపై విమర్శలు :** విజయుడు ఎంపికపై నియోజకవర్గంలో ఇప్ప టికే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇవాళ విజయుడుకు టికెట్ ఇస్తూ అధి ష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిణామంతో అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే డా. అబ్రహాం పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నటున తెలుస్తుంది. నేడు తన అనుచరులతో సమాలోచనలు చేసి నిర్ణయం తీసు కునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్య ర్థి సంపత్‌కుమార్‌కు మద్దతు ఇస్తారని కొందరంటుంటే, జనసేన పార్టీ నుండి పోటీచేసే అవకాశం లేకపోలేదని మరికొందరు చెబుతున్నారు.

## లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి

### మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి. రవినాయక్



ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారి రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 07 ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపు కేంద్రా లలో అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. మంళవారం ఆయన ధర్మాపూర్ సమీ పంలో ఉన్న జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్ల విషయమై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి మరోసారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు, మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లు, మీడియా కేంద్రం తదితర అంశాలపై చర్చించారు. అంతేకాక అధికారులు, అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ఇతరుల వాహనాల పార్కింగ్, 100మీటర్ల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలు, తదితర విషయాలపై రిటర్నింగ్ అధికా రులు, ఇతర సంబంధిత అధికారులతో చర్చించారు. త్వరితగతిన కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మహబూబ్‌నగర్ ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సర్వే ల్యాండ్ రికార్డులు ఎడి కిషన్‌రావు, నియోజకవర్గ కేంద్రం మండలాల ఏఈ ఆర్ఓలు, పోలీస్ అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎన్నికల బృందాలు వేగవంతంగా పనిచేయాలి

- మహబూబ్‌గర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్
- ఎఫ్ఎస్‌టి, సి విజిల్ బృందాలతో సమీక్ష



మాట్లాడుతున్న మహబూబ్‌గర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 7 ప్రభాతవార్త:** ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిస్‌టి బృందాలతో పాటు, సి విజిల్ బృందాలు ఇంకా వేగవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. నామినేషన్లు పూర్తయిన తర్వాత ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉందని, అందువల్ల దీనిని దృష్టిలో ఉంచుకుని బృందాలన్నీ చురుకుగా ఉండటమే కాకుండా వారి పనిని ఇంకా వేగవంతం చేయాలని చెప్పారు. మంగళవారం ఆయ న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో పై బృందాలతో ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, అక్రమంగా తరలించే డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిస్‌టి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ ప్రాంతాల నుండి ఎన్నికలకు సంబంధించి



హాజరైన అధికారులు

వచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు సి విజిల్ యాప్‌తో పాటు, 1950 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలి పారు. సి విజిల్, 1950 కాల్ సెంటర్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో విధులకు గైర్హాజరు కావద్దని, అంతేకాక వారికి బదులుగా ఇంకొకరిని విధులలో ఉంచకూడదని ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే హాజరు కావడమే కాకుండా సాంకేతిక పరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై ప్రతి బృందం ప్రతిరోజు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నది? ఎన్ని సీజ్ చేస్తున్నది? అలాగే ఎంత మద్యం, డబ్బు సీజ్ చేస్తున్న అంశాలన్నింటిని సమీక్షించడం జరుగు తుందని ఆయన తెలిపారు. అలాగే సి విజిల్ కంప్లైంట్‌లపై కూలంకశంగా సమీక్షించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. నామినేషన్లు పూర్తయిన తర్వాత ఇంకా కంప్లైంట్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఈ బృందాలన్ని మరోసారి వారి పనితీరును సమీక్షించుకుని ఇంకా వేగవంతం కావాలన్నారు. బృందాలు ఎప్పటికప్పుడు ఎక్కడ పని చేస్తున్న విషయాన్ని జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. సీ విజన్ టీం ఇంకా క్విక్‌గా రెస్పాండ్ కావాలని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ సెల్ నోడల్ అధికారి, డిఎఫ్ఓ సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమఅధికారిచత్రునాయక్, జిల్లాఇన్ఫర్మేటిక్‌అధికారిసత్యనారాయణమూర్తి తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డికి ఘన స్వాగతం

### మేఘారెడ్డికి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ రావడం పట్ల ఆలయాల్లో పూజలు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్7, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మేఘా రెడ్డికి టికెట్ కు వరిం చడం పట్ల మంగళవారం మేఘా రెడ్డి బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీరంగ పురం ఆలయాల్లో ప్రత్యేక పూ జలు చేశారు. ఉదయం వనపర్తి పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీరంగానాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నాచహాల్లి, కంచిరావుపల్లి, కంబల్లాపురం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బాణాసంచా కల్చి స్వాగతం పలికారు. అనంతరం పెబ్బేరు మీదుగా బీచుపల్లి వెళ్లే సమయంలో పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు నాయ కులు పెబ్బేరు మీదుగా బీచుపల్లి వెళ్లే సమయంలో పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు నాయకులు పెబ్బేరు పట్టణ చౌరస్తాలోని సుభాష్ చంద్రబోస్ విగ్ర హానికి పూలమాలలు వేసి, అక్కడి నుంచి ర్యాలీగా బయ లుదేరిన వవారు పార్కులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరిన వారు పార్కులో ఏర్పాటు చేసిన అంబ ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బీచ్ పల్లి ఆంజనేయ స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి రంగాపురం గ్రామానికి వెళ్లారు గ్రామానికి వచ్చిన ఆయనకు రంగాపురం గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడే కొద్దిసేపు గ్రామస్తులతో మాట్లాడిన ఆయన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అందుకు సహకరించిన ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గౌరవ శ్రీ చిన్నారెడ్డికి టీపీసీసీ అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలన్ని నిరుపేదలకు ఉపయోగపడే విధంగానే ఉన్నాయని అన్నారు.





బీచుపల్లి ఆలయాల్లో మేఘారెడ్డి పూజలు, పెబ్బేరులో అభిమానుల ఘన స్వాగతం

# పాలకుల నిర్లక్ష్యం వల్లే నడిగడ్డ అభివృద్ధి జరగలేదు..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రారంభమైందని ధరణి తీసేస్తే తను భూములను ఆక్రమించిన బండారం బయటపడుతుందని భయం కెసిఆర్‌కు వచ్చిందని అన్నారు. పేదలకు ఇల్లు కట్టించిన ఘనత తమదని ఏది చేతకాక ఒట్టి మాటలతో కాలం వెల్ల బుచ్చుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని రామ్మోహన్‌రెడ్డిని తరిమికొట్టాల్సి న బాధ్యత నీపై ఉందని ఆయన అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే చెరువులో మట్టి ని వాగులో ఇసుకను మాయం చేసిన ఈయన పేద భూములను ఆక్రమిం చుకుని రియల్ ఎస్టేట్ దందాలో కమిషన్లకు తరలిపోయాడని ప్రశ్నించిన వారిని బూతుమాటలు తిట్టిన ఈయనని ఆయన పిలుపునిచ్చారు. ప్రభు త్వం అధికారంలోకి రాగానే మొత్తం నియోజకవర్గంలో ఆత్మకూరులో మొక్కల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని మక్తల్ మహిళా డిగ్రీ కళా శాల బస్ డిపో ఫైర్ స్టేషన్ 100 పడకల ఆసుపత్రి పేదలకు ఇందిరమ్మ ఇల్లు దళితులకు మూడెకరాల భూమి అందరికి పింఛన్లు మేనిఫెస్టో ఉన్న అంశాలన్నింటిని తుచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. సంగం బండ భూత్పూర్ కింద రిజర్వాయర్ల కింద చివరి ఆయకట్టు వరకు పిల్ల కాలువలను తవ్వి బీడు భూములకు నీరందించే బాధ్యత తమదని అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా పరి షత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ, సీతాదయాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పోలీస్ పటే ల్ చంద్రశేఖర్‌రెడ్డి, గవినోళ్ల బాలకృష్ణారెడ్డి, ముష్టిరవి పాల్గొన్నారు.

**ఇటిక్యాల, నవంబరు 07 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రైతు లకు 24 గంటలపాటు కరెంటు ఇచ్చిందని 2004 సంవత్సరంలో అప్ప టి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కరెంటు బకాయిలను 1900 కోట్లు చెల్లించి రైతు బకాయిలను మాఫీ చేసిందని రైతులపై ఉన్న కేసులను కూడా తొలగించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులకు మూడు గంటలే ఇస్తారని తాను అన్నట్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నా రని తాను ఆ మాట ఎక్కడ అన్నానో ముఖ్యమంత్రి కెసిఆర్ చర్చకు సిద్ధ మా అని అలంపూర్‌లో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి సహకరించిందని అదేవిధంగా ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులకు నడిగడ్డలో ఎమ్మెల్సీ పదవి ఇస్తామని అంతేకాక వారికి ఎస్టీ జాబితాలో చేరుస్తామని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రజలకు వివ రించారు. మంగళవారం రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ మొదటగా జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రజాగర్జన సభకు చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ చౌరస్తానుండి వేలాది మంది కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి వస్తూ సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. అనంతపురం సభలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో విద్యావంతుడు పేద దళిత కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు సంపత్‌కుమార్‌కు 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తేచల్లా వెంకటరాంరెడ్డి అడ్డుకొనిఅబ్రహాంకు ఇప్పించారని మరోసారి 2014లో కాంగ్రెస్‌పార్టీ టికెట్ ఇస్తే అలంపూర్ ప్రజలు గెలిపించారని ఆ సమయంలో రైతుల కోసం ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రైతుల పక్షాన పోరాడుతూ సింధనూరు దగ్గర రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి ఎమ్మెల్యే ఎత్తిపోతల పథ కం సాధించారన్నారు. అసంపూర్తిగా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ఉందని దీనికింద మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టలేదని మండిపడ్డారు. అదే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మొదటి ప్రభుత్వంలో పుష్కరాల సమ యంలో కృష్ణానదిలో పుణ్యస్నానం ఆచరించి అమ్మవారి ఆలయ అభి





వృద్ధికి 100 కోట్లు ఇస్తానని చెప్పిన ఆ మాట నెరవేర్చక అమ్మవారిని సైతం మోసం చేశారని గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఎన్నికల సమయంలో హడావిడిగా 100 పడకల ఆసుపత్రిని మంత్రులు ప్రారంభించారని కానీ అక్కడ డాక్టర్లు, సిబ్బంది ఎవరు లేరని ఆసుపత్రి ఎందుకు పనికా రాకుం డా మారిపోయిందన్నారు. తెలంగాణలో రైతులకు ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తే సబ్ స్టేషన్ల దగ్గరికి పోయి చర్చకు సిద్ధమా అని కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఒకవేళ ఇస్తున్నట్లు రుజువైతే మా నామిన షన్లను వాపసు తీసుకుంటామని లేకపోతే నడిగడ్డలో కెసిఆర్ ముక్కు నేల కు రాయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రభుత్వంపై కెసిఆర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆర్డీఎస్ ప్రాజెక్టుపై ఏదైనా సమస్య ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నాన్నారు. సంపత్‌కుమార్ దళిత కుటుంబంలో పుట్టి పెరిగిన ఆయన ఏఐసిసి స్థాయిలో ఉన్నారని అలంపూర్ నియోజకవర్గంలో చల్లా వెంకటరామిరెడ్డి ప్రతిసారి అభ్యర్థిని మార్చుతూ దళితులకు అన్యాయం చేస్తున్నారని దళి తుల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈసారి కూడా అబ్రహాం కాకుండా మరో తన మనిషికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇప్పించుకుంటున్నారని దళితులు, బిసిలు, మైనార్టీ వర్గాలు చైతన్య వంతులై బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించి అలంపూర్‌లో సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రభుత్వంలో నిర్ణయాలు తీసుకునే పదవిలో ఉంటారని ప్రజలకు రేవంత్‌రెడ్డి వివరించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే మా ప్రభుత్వంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చే వాళ్లమని కాంగ్రెస్‌పార్టీ చల్లా కుటుంబానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్న అవన్ని మరిచిపోయి వెంకట్రామిరెడ్డి కెసిఆర్ వంచన చేరపోయారని ఆరోపించారు. అలంపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని సంపత్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో నా రాజకీయ జీవితంలో రైతుల కోసం ప్రజల కోసం ప్రజాసమస్యల కోసం పోరాడుతూ వచ్చానని 2014లో అలంపూర్‌లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు మర చివర ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు సింధనూరులో వేలాది మంది రైతులతో కలిసి ధర్నా నిర్వహించగా ప్రభుత్వం దిగివచ్చి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం మంజూరైందని ఆ పథకం కూడా ఇప్పటికి అసంపూర్తిగా మిగిలిపోయిందని తన హయాంలోని అలంపూర్‌లో 100 పడకల ఆసుపత్రి, మిని బస్సు డిపో, రెసిడెన్షియల్ కాలేజీలు, ఇలా ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టానన్నారు. అదేవిధంగా నడిగడ్డలో రైతు లకు కాలువల వెంట సాగునీరు విడిపించేందుకు పోరాటం చేశానని గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజా ర్టీతో గెలిపించాలని నాయకులు కార్యకర్తలకు సంపత్‌కుమార్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరగావారికి కండువాలు వేసి స్వాగతించారు. శాంతినగర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభకు పెద్ద ఎత్తున వేలాది మంది కార్యకర్తలు హాజరు కాగా శాంతినగర్ పట్టణం నుండి సభ ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తల సందడి నెలకొంది. సమావేశంలో సీనియర్ నాయకులు కొంకల నాగేశ్వర్‌రెడ్డ, సంపత్‌కుమార్ సతీమణి మహాలక్ష్మి, మహిళ నాయకులు నాగశిరోమణి, వైస్ ఛైర్మన్ సుజాత, నాయకులు షేక్షావలి, రామకృష్ణారెడ్డి, జోగుల రవి, రుక్మానందరెడ్డి, సోమనాద్రి, జైపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మెడికల్ మద్దిలేటి, నియోజ కవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో మహిళలకు పెద్దపీట

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు దీపదాస్ మున్షీ



**కొల్లాపూర్, నవంబరు 07 ప్రభాతవార్త :** దేశంలో మహిళలకు రాజకీయ అవ కాశాలు కల్పించి చట్ట సభల్లోకి అవకా శాలు కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఒక మహిళను ఈ దేశానికి ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు దీపదాస్ మున్షీ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ ఎస్ఎం ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు మద్దతుగా ప్రకటించిన ఆరు గ్యారం టీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. కొల్లా పూర్‌లో కాంగ్రెస్ మహిళా శక్తి సమ్మేళనానికి భారీగా హాజరైన మహిళా కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పని చేసే మహిళలకు కాంగ్రెస్‌పార్టీలో రాజకీయ అవకాశాలు మెండుగా ఉంటాయని, ఈ దేశానికి మొదటి మహిళ ప్రధా నిగా ఇందిరాగాంధిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కొల్లా పూర్ నియోజకవర్గంలో పురుషులతో సమానంగా మహిళలు ఉన్నారని మహిళలు అందరు కలిసికట్టుగా కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అధిక ప్రాధాన్యత మహిళలకే కల్పించారని ఈ ఆరు గ్యారంటీలను నియోజకవర్గంలోని ప్రతి మహి ళకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రె స్ పార్టీ అబ్జర్వర్ పివి మోహన్, కర్ణాటక ఫిల్మ్ స్టార్ భావన, మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గౌరమ్మ, నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి మహిళ కాంగ్రెస్ శ్రేణులుభారీగా హాజరయ్యారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, మహిళ ఎంపిపి, జడ్పీటిసిలు, ఇతర ప్రస్తుత, మాజీ మహిళా ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల మహిళా కాంగ్రెస్ నాయ కురాలు పాల్గొన్నారు.

## అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడుకు బిఫామ్

### కెటిఆర్ చేతుల మీదుగా బిఫామ్ అందజేసిన పార్టీ అధిష్టానం



**ఉండవెల్లి, నవంబరు 07 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని ఇన్ని రోజులు ఎవరికి ఇవ్వాలని సర్వేలు చేయిస్తే చల్లా అను చరుడు, విజయుడు అయితే మంచివాడు, మన చల్లా అడుగు జాడల్లో నడుచుకుం టూ, ఫీల్డ్ అసి స్టెంట్‌గా ప్రజలకు సేవలందిస్తూ, మండల ఆఫీస్‌లో గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ చల్లా వెంకటరామిరెడ్డి చెప్పిన పనులన్నీ చేస్తూ ప్రజల నమ్మకాన్ని వెంట పెట్టుకుని ప్రజలలో మంచి పేరు సంపాదించు కున్న విజయుడుని మంచి మెజార్టీతో గెలిపించుకుని చల్లా వెంకట్రామిరెడ్డి మీద నమ్మకం పెట్టుకుని కెసిఆర్, కెటిఆర్ నమ్మకాన్ని నిలబెట్టు కుందామని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## 5వ రోజు రెండు నామినేషన్లు దాఖలు




**ఇటిక్యాల, నవంబరు 07 ప్రభాతవార్త:** సాధారణ ఎన్ని కలలో భాగంగా అలంపూర్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి మంగళవారం ఇద్దరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. అయిజ పట్టణానికి చెందిన మేరమ్మ భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున రెండుసెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ తరపున మాదన్న తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేయగా వారి నామినేషన్ల పత్రాలను పరిశీలించి తీసుకోవడం జరిగిందని అలంపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ వివరించారు.